

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 20 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 21, డిసెంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్





డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# ఇతర మతాలను కించపరిస్తే కఠిన చర్యలు !

**ఇతర మతాలను కించపరిస్తే కఠిన చర్యలు**

**ఆ చట్టం తీసుకువస్తాం సీఎం రేవంత్ రెడ్డి**

**ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న రేవంత్ రెడ్డి**

**డిసెంబర్ నెల కాంగ్రెస్ పార్టీకి ఎంతో కీలకమన్న ముఖ్యమంత్రి**

**వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో హేట్ రేట్ చట్టం తీసుకువస్తామని వెల్లడి**





**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

ఇతర మతాలను ఎవరైనా కించపరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో హేట్ రేట్ చట్టం ప్రవేశపెడతామని వెల్లడించారు. ఎవరి మతాన్ని వారు ఆచరించే స్వేచ్ఛను తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. ఇటీవల కర్ణాటక ప్రభుత్వం ఇతర మతాలను కించపరచకుండా చట్టాన్ని సవరించిందని గుర్తు చేశారు. క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటున్నామంటే సోనియా గాంధీ పాత్ర, త్యాగం ఉందని అన్నారు. డిసెంబర్ నెల కాంగ్రెస్ పార్టీకి చాలా కీలకమైనదని ఆయన అన్నారు. డిసెంబరు నెలలో ప్రజాప్రభుత్వం ఏర్పడిందని, సోనియా గాంధీ ఇదే నెలలో జన్మించారని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఏసు ప్రభువు బోధనల స్ఫూర్తితోనే తమ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. శాంతిని కాపాడుతూనే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. పేదవాడి ఆకలి తీర్చాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ఆహార భద్రత చట్టాన్ని తీసుకువచ్చిందని గుర్తు చేశారు. ప్రతి పేదవాడికి నెలకు 6 కిలోల సన్నబియ్యం అందిస్తున్నామని, ఉచిత విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో వ్యవసాయంపై రూ. 1.04 లక్షల కోట్లు ఖర్చు పెట్టామని అన్నారు. ద్వేషించే వారిని కూడా ప్రేమించేలా జీసస్ చేశారని, ప్రపంచానికి ఆయన శాంతి సందేశం అందించారని తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు మనిషి సగటు జీవన ప్రమాణం 32 ఏళ్లు అయితే ప్రస్తుతం 72గా ఉందని, ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత చేశాయో క్రైస్తవ మిషనరీలు కూడా అంతేచేశాయని ప్రశంసించారు.

## బ్రహ్మోత్సవాలు బ్రహ్మాండంగా నిర్వహిస్తాం

ప్రభుత్వ ప్రతిష్టను పెంపొందించడమే ముందున్న లక్ష్యం

జాతర ప్రాంత ప్రదేశమంతా ప్లాస్టిక్ నిషేధితంగా కంకణ బద్ధులై మెలగాలి

సీసీ కెమెరాల నిఘా నీడలో భక్తులకు భద్రత కల్పించాలి

ప్రాముఖ్య అతి ప్రాముఖ్యత దాతలకు ప్రత్యేక సందర్శనార్థం ఏర్పాటు చేయాలి

సమిష్టి కృషితో బ్రహ్మోత్సవాలను దిగ్విజయంగా నిర్వహించాలి

సమీక్ష సమావేశంలో దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

2




## జగన్ బర్త్‌డే ఫ్లెక్సీలో కేసీఆర్, కేటీఆర్..

2

తాడేపల్లిలో వైరల్ అవుతున్న కటౌట్!

నేడు వైసీపీ అధినేత జగన్ పుట్టినరోజు

సమరశంఖం పూరిస్తున్న జగన్‌తో పాటు కేసీఆర్, కేటీఆర్ చిత్రాలు

అధికారం పోయినప్పటికీ చెక్కుచెదరని స్నేహం





## నాంపల్లిలో కోర్టుకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

గతంలో ఓయూ, తిరుమలగిరి, మఠంపల్లి పీఎస్‌లలో నమోదైన కేసులు

విచారణలో భాగంగా వ్యక్తిగతంగా కోర్టుకు హాజరైన ముఖ్యమంత్రి

ఎన్నికల కోడ్ ఉల్లంఘన, పోలీసులపై అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో కేసులు

2

## సజ్జనార్ సంచలన నిర్ణయం

2

టాస్క్‌ఫోర్స్ పోలీసులకు షాకిచ్చిన సీపీ

ఒకేసారి 80 మంది సిబ్బందిని బదిలీ చేసిన హైదరాబాద్ సీపీ

కానిస్టేబుల్ నుంచి ఎస్సై వరకు ర్యాంకు అధికారుల అటాచ్

కొన్నేళ్లుగా టాస్క్‌ఫోర్స్‌లో పాతుకుపోయిన అధికారులు





## పద్దెనిమిదేళ్లుగా అక్కడే తిష్ట...?

మల్లన్న ఆలయం నుంచి కదలంటున్న జూనియర్ అసిస్టెంట్

మల్లన్న ఆలయంలో మాయదారి లెక్కలు మాయమవుతున్న పైసలు

పెన్సిల్తో రాసుట్లో గొప్పోడు ఆగంచేసుట్లో అగ్రకిరణుడు

కోట్లదందాకెగభడి మల్లన్న కొంపముంచుతున్నాడు.

రాజకీయ నాయకులతో లింకులు ప్రశ్నిస్తేదాడులు అధికారి ముసుగులో కాంట్రాక్టర్ అవతారం

డీసీఆర్ రికార్డులెలా మారుతున్నాయి పైసలు ఆగమవుతున్నాయి.

ఆలయంలో మాయ చేస్తున్న చెక్కుచెదరని జూనియర్ అసిస్టెంట్ కుర్చీ

4

# గుంటూరు జిల్లా రైల్వే డివిజన్ పరిధిలో అభివృద్ధి

**శంకర్ విలాస్ వంతెన రైల్వే ట్రాక్‌పై పాత వంతెన కూల్చివేత**
**కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్**

**గుంటూరు,డిసెంబర్20(జై భీమ్ న్యూస్):**

గుంటూరు జిల్లా రైల్వే డివిజన్ పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శంకర్ విలాస్ వంతెన రైల్వే ట్రాక్ పై ఉన్న పాత వంతెనను కూల్చివేసే పనులను ఒక ఏజెన్సీకి అప్పగించినట్లు చెప్పారు. ఈ పనులు పూర్తి కావడానికి 6 రోజుల సమయం పడుతుందని అధికారులు అంచనా వేశారన్నారు. అలాగే, ఫ్లై ఓవర్ నిర్మాణానికి పెండింగ్‌లో ఉన్న భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేస్తామని మంత్రి పెమ్మసాని హామీ ఇచ్చారు. నందివెలుగు వంతెన పనులను త్వరగా పూర్తి చేసి ఆగస్టు నెలలో ప్రారంభించనున్నట్లు పెమ్మసాని వెల్లడించారు. పలకలూరు, ఇన్నర్ రింగ్ రోడ్ ఆర్‌ఓబీల నిర్మాణ పనులు ఫిబ్రవరి, మార్చి నెలల్లో మొదలవుతాయని తెలిపారు. గుంటూరు శ్యామలా నగర్ వద్ద ఆర్‌ఓబీ కోసం అడ్డంగా ఉన్న నిర్మాణాలను తొలగించాల్సి ఉందని, దీనిపై యజమానులతో చర్చలు జరుపుతామని కేంద్ర మంత్రి చెప్పారు. గుంటూరు శివారులోని మొండిగేటు వద్ద డ్రెయినేజీ వ్యవస్థ కోసం రూ.6 కోట్లతో పనులు చేపడుతున్నట్లు వివరించారు. అలాగే, గుంటూరు రైల్వే స్టేషన్ అండర్ పాస్‌లోకి వర్షపు నీరు చేరకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని పెమ్మసాని తెలిపారు. తెనాలిలో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపేందుకు ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ కోరిక మేరకు అధికారులు సానుకూలంగా స్పందించారని పెమ్మసాని పేర్కొన్నారు. ఈ అభివృద్ధి పనులతో గుంటూరు జిల్లా రవాణా వ్యవస్థ మరింత బలోపేతమవుతుందన్న నమ్మకం వ్యక్తం చేశారు. కేంద్రమంత్రి నిర్వహించిన ఈ సమీక్షా సమావేశంలో స్థానిక ఎమ్మెల్యేలు, రైల్వే అధికారులు పాల్గొన్నారు.



# ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు

**ప్రభాకర్ రావుపై విచారణ వేగవంతం**
**ఆధారాలు రాబట్టే యత్నాల్లో అధికారులు**

**హైదరాబాద్,డిసెంబర్20(జై భీమ్ న్యూస్):**

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ వేగం పెంచింది. ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వం తాజాగా కొత్త ప్రత్యేక దర్యాప్తు బృందం ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో సిట్ విచారణ కొనసాగనుంది. కొత్తగా ఏర్పాటు చేసిన సిట్‌లో 9 మంది అధికారులు ఉన్నారు. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు శనివారం నుంచి కీలక విచారణను ప్రారంభించారు. ఈ కేసులో కీలక నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ గడువును మరో వారం రోజుల పాటు సుప్రీం కోర్టు పొడిగించింది. ఇందులో భాగంగా ప్రభాకర్ రావును పోలీసులు మళ్లీ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి విచారణ చేపట్టనున్నారు. వారం రోజుల విచారణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించిన కీలక నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని పోలీస్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ కేసుకు సంబంధించిన కీలక ఆధారాలు, మరికొందరి పాత్రపై స్పష్టత వచ్చే అవకాశం ఉండటంతో రాజకీయ, పరిపాలనా వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ పీఎస్‌లో ప్రస్తుతం ప్రభాకర్ రావును సిట్ అధికారులు విచారిస్తున్నారు. ఈ కేసును సమగ్రంగా పరిశీలించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త సిట్‌ను నియమించగా.. ఆ బృందంతో శుక్రవారం హైదరాబాద్ సీపీ సజ్జనార్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేసు పురోగతి, విచారణ విధానం, సాంకేతిక అంశాలు, ఆధారాల సేకరణ వంటి పలు కీలక విషయాలపై సిట్ అధికారులకు సీపీ స్పష్టమైన దిశానిర్దేశర చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు శనివారం ఉదయం నుంచే పలువురు సిట్ అధికారులు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని విచారణ ప్రారంభించారు. అధికారులు ఈ వారం రోజుల పాటు ప్రభాకర్ రావును నిరంతరంగా ప్రశ్నించనున్నారు. సిట్ విచారణను సమర్థవంతంగా నిర్వహించేందుకు బషీర్‌బాగ్‌లోని సీసీఎస్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఒక రూమ్‌ను కేటాయించారు. అక్కడే కస్టోడియల్ విచారణ జరగనుంది. ప్రభాకర్ రావును ఈ నెల 25వ తేదీ వరకు కస్టడీలో ఉంచి విచారించేందుకు సుప్రీంకోర్టు అనుమతి లభించినట్లు సమాచారం. ఇప్పటికే ఈ కేసులో అరెస్టయిన ఇతర నిందితులను కూడా సిట్ అధికారులు పిలిపించి, ప్రభాకర్ రావు ఎదుటే ప్రశ్నిస్తున్నారు. గతంలో వారు ఇచ్చిన స్టేట్‌మెంట్లు, సాంకేతిక ఆధారాలు, డేటా విశ్లేషణ ఆధారంగా ప్రభాకర్ రావును సమగ్రంగా విచారిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పాత్ర పోషించిన వ్యక్తిగా భావిస్తున్న ప్రణీత్ రావుతో కలిపి కూడా ప్రభాకర్ రావును సిట్ అధికారులు ప్రశ్నించనున్నారు. వీరిద్దరి మధ్య జరిగిన సంభాషణలు, ఆదేశాలు, అమలైన విధానం, రాజకీయ నేతలు, ఇతరుల ఫోన్ల ట్యాపింగ్ అంశాలపై స్పష్టత కోసం అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

# పంచాయితీ ఎన్నికలపై కాంగ్రెస్ పోస్ట్‌మార్టమ్

## 16 మంది ఎమ్మెల్యేల పనితీరుపై ఆగ్రహం

**హైదరాబాద్,డిసెంబర్20(జై భీమ్ న్యూస్):**

పంచాయతీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ అధిష్ఠానం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించింది. సీఎం రేవంత్‌రెడ్డి , టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ తదితరులు సమావేశానికి హాజరయ్యారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలపై చర్చించారు. ఇటీవలి ఫలితాలపై పోస్టుమార్టమ్ నిర్వహించారు. రెబల్స్‌ను సమన్వయం చేయలేని ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులపై రేవంత్‌రెడ్డి, మహేశ్‌కుమార్ గౌడ్ అసహనం వ్యక్తం చేశారు. పంచాయతీ ఎన్నికల్లో సరిగా పనిచేయని 16 మంది ఎమ్మెల్యేలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా నల్లగొండలో ఎమ్మెల్యేల్లో సమన్వయ లోపం కనిపించిందని భావించారు. రెబల్స్‌తో సమన్వయ లోపం, బంధువులను అభ్యర్థులుగా నిలబెట్టడాన్ని తప్పుబట్టారు. పార్టీకి తీరని నష్టం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. వైఖరి మార్చుకుని పార్టీ నియమ నిబంధనలకు లోబడి పనిచేయాలని ఆదేశించారు. తెలంగాణలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ జయకేతనం ఎగురవేసింది. మొదటి, రెండో విడతల్లో సుమారు 56 శాతం స్థానాలను గెలిచిన పార్టీ మూడో విడతలోనూ అదే ఆధిక్యాన్ని కొనసాగించింది. 31 జిల్లాల్లోని 12,733 పంచాయతీ సర్పంచి పదవులకు మూడు విడతల్లో ఎన్నికలు జరిగాయి. ఇందులో 7,010 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. 3,502 స్థానాల్లో భారాస గెలుపొందింది. భాజపా 688 స్థానాలు పొందగా... ఇతరులు 1,505 స్థానాల్లో గెలిచారు. అయితే తమకు పట్టున్న కొన్ని చోట్ల స్థానాలను కోల్పోవడంపై కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్‌గా ఉంది. ఈక్రమంలోనే దానికి బాధ్యులైన ఎమ్మెల్యేలు, నియోజకవర్గ బాధ్యులతో సమావేశం నిర్వహించింది.

# కాకతీయ యూనివర్సిటీ అంతర్ కళాశాలల అథ్లెటిక్ మీట్ ముగింపు



**(హనుమకొండ జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీ అంతర్ కళాశాలల అథ్లెటిక్ మీట్ 20-12-2025 రోజున కాకతీయ యూనివర్సిటీ మైదానంలో ఘనంగా ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం గారు విజేత జట్లకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ అథ్లెటిక్ మీట్‌లో యూనివర్సిటీ పరిధిలోని మూడు జిల్లాలకు చెందిన 36 కళాశాలల నుంచి మొత్తం 210 మంది విద్యార్థినులు, 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈరోజు జరిగిన పోటీలలో 5000 మీటర్స్, 400 మీటర్స్, 4ఐ400 మీటర్స్ రిలే, 100 మీటర్స్, డిస్కస్ త్రో, షాట్‌పుట్, హై జంప్, ట్రిపుల్ జంప్ వంటి విభాగాల్లో పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం గారు హాజరయ్యారు. గౌరవ అతిథులుగా సెక్రటరీ ప్రొఫెసర్ వై. వెంకయ్య గారు, ఫిజికల్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ సోమన్న గారు, జనరల్ సెక్రటరీ డాక్టర్ కె. సునీల్ రెడ్డి గారు పాల్గొన్నారు. అదేవిధంగా వివిధ కళాశాలలకు చెందిన ఫిజికల్ డైరెక్టర్లు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ పోటీలకు ఆర్గనైజింగ్ సెక్రటరీగా డాక్టర్ ఎస్. కుమారస్వామి గారు వ్యవహరించారు. ఈ అథ్లెటిక్ మీట్ రెండు రోజులపాటు విజయవంతంగా నిర్వహించబడిందని తెలిపారు. ఈ సందరరేగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం గారు మాట్లాడుతూ, మానవ జీవితంలో క్రీడలు తప్పనిసరిగా ఉండాలని, విద్యార్థులు శారీరకంగా మరియు మానసికంగా ద ృఢంగా ఉండి విద్యను అభ్యసించాలని సూచించారు. "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే మాటను మరోసారి గుర్తు చేస్తూ, ప్రతి ఒక్కరూ తమ రోజువారీ దినచర్యలో వ్యాయామాన్ని అలవాటు చేసుకోవాలని అన్నారు. క్రీడల్లో గెలుపు%--%ఓటములు సహజమని, క్రీడాసూార్తితో ముందుకు సాగాలని తెలిపారు. అలాగే క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులను ప్రోత్సహిస్తూ, వారు భవిష్యత్తులో మంచి స్థానాల్లో నిలిచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కాకతీయ యూనివర్సిటీకి మంచి గుర్తింపు తీసుకురావాలని పిలుపునిచ్చారు. కాకతీయ యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు ద్వారా క్రీడాకారులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని వ్యక్తం చేశారు. ఈ అథ్లెటిక్ మీట్‌లో పురుషుల ఓవరాల్ చాంపియన్‌షిప్ %--% కాకతీయ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ విజయం సాధించింది. మహిళల ఓవరాల్ చాంపియన్‌షిప్-టిటిడబ్ల్యూడీఆర్సీ, కొత్తగూడెం (%ఖుణచీ%) కళాశాల విజయం సాధించింది. వ్యక్తిగత చాంపియన్‌షిప్‌లు:మహిళల (సీనియర్ %ప% బిగినర్) విభాగం %--% మైతిలి పురుషుల విభాగం %--% ఏ. గౌతమ్ (శ్రీ చైతన్య డిగ్రీ కాలేజ్, ఖమ్మం) ఈ అథ్లెటిక్ మీట్‌కు హాజరైన అన్ని క్రీడాకారులకు కాకతీయ యూనివర్సిటీ ద్వారా వసతి మరియు ఇతర అవసరమైన సౌకర్యాలు కల్పించబడ్డాయి.

# ఉద్యోగ నియామకాల్లో జాప్యం తగదు

**జాబ్ క్యాలెండర్ ఉండాల్సిందే**
**లేకుంటే యువత భవిష్యత్ దెబ్బతింటుంది**
**తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**హైదరాబాద్,డిసెంబర్20(జై భీమ్ న్యూస్) :**

పబ్లిక్ సర్వీస్ కమిషన్లు దేశ పరిపాలనా వ్యవస్థకు వెన్నెముకలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. న్యాయమైన, పారదర్శక నియామకాల ద్వారానే ప్రజాసేవలో ప్రతిభకు స్థానం ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. రామోజీ ఫిల్మ్ సిటీలో ఏర్పాటు చేసిన 26వ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ల జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పరీక్షలకు వార్షిక జాబ్ క్యాలెండర్ తప్పనిసరని అన్నారు. ఉద్యోగ నియామకాల జాప్యం యువత భవిష్యత్తును దెబ్బతీస్తాయని.. ముందస్తు ప్రణాళికతోనే వారిలో విశ్వాసం పెరుగుతుందని చెప్పుకొచ్చారు. తెలంగాణ పీఎస్సీ విజయవంతంగా జాబ్ క్యాలెండర్ అమలు చేస్తోందని చెప్తూ కమిషన్ ఛైర్మన్, సభ్యులను రాష్ట్ర ప్రభుత్వం తరఫున అభినందించారు. పారదర్శకతే పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ప్రాణమని.. ప్రశ్నాపత్రాల తయారీ నుంచి తుది ఎంపిక వరకూ ప్రతి దశ స్పష్టంగా ఉండాలన్నారు. ప్రశ్నాపత్రాల లీకేజ్‌లు ప్రజాసేవ విలువలకు విరుద్ధమని.. వాటిని కట్టడి చేసేందుకు ఆధునిక భద్రతా వ్యవస్థలు, నైతిక శిక్షణ అవసరమని సూచించారు. రిజర్వేషన్లు సంఖ్యలకే కాదని, వాస్తవిక ఫలితాలు ఇవ్వాలంటూ డిప్యూటీ సీఎం భట్టి చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు, పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ బుర్రా వెంకటేశం హాజరయ్యారు.

# కాసిపేట శివారులో పెద్దపులి సంచారం

**అప్రమత్తంగా ఉండాలంటూ దండోరా**

**మంచిర్యాల,డిసెంబర్20(జై భీమ్ న్యూస్) :**

మంచిర్యాల జిల్లా కాసిపేట, బెల్లంపల్లి మండలాల శివారులో పెద్దపులి సంచారం అలజడి సృష్టిస్తుంది. బుగ్గ దేవాలయం సమీపంలో పెద్దపులిని ప్రత్యక్షంగా చూసిన పలువురు.. ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో అటవీ సిబ్బంది బుగ్గ శివాలయ ప్రాంతాల్లో పరిశీలిస్తున్నారు. కాసిపేట మండలంలోని తిరుమలాపూర్ మీదుగా బుగ్గగూడెం ప్రాంతానికి వచ్చిన పెద్దపులి.. అక్కడ సంచరిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇటీవల కాలంలో బుగ్గగూడ శివారులో పెద్దపులి ఓ బర్రెను హతమార్చిన విషయం తెలిసిందే. కాసిపేట, తిర్యాణి మధ్య విస్తరించి ఉన్న అడవుల్లో సంచరిస్తున్న పెద్దపులి మళ్ళీ జనావాసాలకు దగ్గరగా సంచరిస్తుండటంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. బుగ్గ దేవాలయం వెనుక వైపు పెద్దపులి సంచరించగా, వాటి ఆధారంగా అది మాదారం వైపు వెళ్లినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు శివారు గ్రామాల్లో, బుగ్గగూడెం గ్రామ పంచాయతీలో పెద్దపులి సంచారంపై అప్రమత్తంగా ఉండాలని డప్పు చాటింపు వేయించారు. అడవిలోకి వెళ్లొద్దని, పశువులను తీసుకుపోవద్దని, జాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పించారు.

# ప్లాస్టిక్ రహిత స్వర్ణాంధ్రప్రదేశ్‌లో ప్రజలు భాగం కావాలి

**స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మంత్రి డోలా**

**ఒంగోలు,డిసెంబర్20(జై భీమ్ న్యూస్) :**

ప్లాస్టిక్ రహిత స్వర్ణాంధ్రప్రదేశ్‌లో ప్రజలంతా భాగస్వాములు కావాలని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి సూచించారు. శనివారం పొన్నలూరులో స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, కలెక్టర్ పి. రాజబాబు పాల్గొన్నారు. గ్రామంలో రూ.65 లక్షల విలువైన రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి డీబీవీ స్వామి మాట్లాడారు. ప్రజల భాగస్వామ్యంతో పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన, ఆర్థికంగా అభివృద్ధి చెందిన రాష్ట్రాన్ని నిర్మించడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని వ్యాఖ్యానించారు. విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యకరమైన అలవాట్లు పెంపొందించేందుకు ఏపీ వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ముస్తాబు కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ముస్తాబు కార్యక్రమాన్ని అనకాపల్లి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ పాఠశాలలో సీఎం చంద్రబాబు లాంఛనంగా ముస్తాబు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని చెప్పుకొచ్చారు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు.

# కెసిఆర్ అధ్యక్షతన నేడు బీఆర్ఎస్ శాసనసభాపక్షం భేటీ

**నదీ జలాలు, సాగునీటి ప్రాజెక్టులపై ప్రధానంగా చర్చ**
**ఇదే అంశంపై ఉద్యమ కార్యాచరణకు బిఆర్ఎస్ సిద్ధం**
**మీడియాతో మాట్లాడి వివరాలు వెల్లడించనున్న కెసిఆర్**

**హైదరాబాద్,డిసెంబర్20(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ భవన్‌లో ఆదివారం బీఆర్ఎస్ శాసనసభాపక్షం, రాష్ట్ర కార్యవర్గం భేటీ కానుంది. పార్టీ అధినేత కేసీఆర్ నేతృత్వంలో నేతలు సమావేశం కానున్నారు. ఇందులో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొననున్నారు. నదీ జలాలు, సాగునీటి ప్రాజెక్టుల అంశంపై పోరుకు బీఆర్ఎస్ సిద్ధమవుతోంది. ఈ సమావేశంలో వీటిపై కేసీఆర్ ఉద్యమ కార్యాచరణ ప్రకటించనున్నట్లు సమాచారం. ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి తర్వాత గులాబీ బాస్, మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితమయ్యారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన సమావేశాలు, పార్టీ నేతలతో సమావేశాలను కూడా కేసీఆర్ అక్కడి నుంచే నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ రెండేళ్లలో కేసీఆర్ ప్రజలకు కనిపించింది చాలా అరుదనే చెప్పుకోవాలి. అయితే తెలంగాణ సాగునీటి హక్కుల రక్షణ కోసం కేసీఆర్ రంగంలోకి దిగనున్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌కు బీఆర్ఎస్ అధినేత రానున్నారు. కేసీఆర్ అధ్యక్షతన రేపు మధ్యాహ్నం 2 గంటలకు బీఆర్ఎస్ఎల్పీ, రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం జరుగనుంది. నదీ జలాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై కేసీఆర్ సమరశంఖం పూరించనున్నారు. తెలంగాణ సాగునీటి హక్కుల రక్షణ కోసం మరో ప్రజా ఉద్యమంపై మాజీ సీఎం దిశానిర్దేశర చేయనున్నారు. బీఆర్ఎస్ఎల్పీ సమావేశం తర్వాత కేసీఆర్ మీడియాతో మాట్లాడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్‌లో 45 టీఎంసీలకే కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకుందనేది బీఆర్ఎస్ వాదన. నదుల అనుసంధానం పేరుతో ఏపీ జలదోపిడీకి కేంద్రం సహకరిస్తోందని ఆ పార్టీ ఆరోపిస్తోంది. రాష్టాం÷-ర నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నా నోరు మెదపటం లేదని కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పరిస్థితి. కాంగ్రెస్, బీజేపీలను తెలంగాణ సమాజం ముందు దోషిగా నిలబెడతామని బీఆర్ఎస్ చెబుతోంది. మరోవైపు బీఆర్ఎస్ పార్టీ ప్రక్షాళనలపైనా కేసీఆర్ దృష్టి సారించారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు కేసీఆర్ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా.. చాలా రోజుల తర్వాత తమ అధినేత తెలంగాణ భవన్‌కు రానుండటంతో పార్టీ శ్రేణుల్లో జోష్ నెలకొంది.

# ఏనుగుల గుంపును ఢీకొన్న రాజధాని

**పట్టాలు తప్పిన 5 బోగీలు.. ప్రయాణికులు సురక్షితం**

**గౌహతి,డిసెంబర్20(జై భీమ్ న్యూస్):**

అస్సాంలో శనివారం తెల్లవారు జామున రైలు ప్రమాదం చోటు చేసుకుంది. సైరాంగ్ నుంచి ఢిల్లీ నుంచి బయల్దేరిన రాజధాని ఎక్స్‌ప్రెస్ ఏనుగుల గుంపును ఢీ కొట్టింది. ఈ ఘటనలో 8 ఏనుగులు మృతిచెందగా.. మరోకటి తీవ్రంగా గాయపడింది. ప్రమాదం ధాటికి రైలులోని 5 బోగీలు పట్టాలు తప్పాయి. ఈ ఘటనలో ప్రయాణికులెవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని నార్త్‌ఈస్ట్ ఫ్రంటియర్ రైల్వే తెలిపింది. రైల్వే, అటవీశాఖ అధికారులు ఘటనాస్థలానికి సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదం కారణంగా ఈ మార్గంలోని రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. పలు రైళ్లను దారి మళ్లించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనపై రైల్వే అధికారులు దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# జనవరిలో జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని విజయవంతం చేయాలి






**ప్రతి జిల్లాలో రోడ్డు భద్రత ఫోర్స్ వాలంటీర్స్ బృందాలను ఏర్పాటు చేయాలి**

**నెలాఖరులోపు జిల్లా కలెక్టర్‌ల ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో రోడ్ సేఫ్టీ కమిటీల సమావేశం నిర్వహించాలి**

**ప్రతి జిల్లాలో రవాణా శాఖ, ఆర్టీసీ, పోలీస్, ట్రాఫిక్,విద్యా శాఖ, వెల్ఫేర్ అధికారులు సమన్వయం చేసుకొని రోడ్ సేఫ్టీ కార్యక్రమాలు నిర్వహించాలి**

**రోడ్డు భద్రతా నిబంధనలపై విద్యార్థులకు, డ్రైవర్లకు అవగాహన సదస్సులు నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ లో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**(వరంగల్ జై భీమ్ న్యూస్)**

రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించి మరణాల రేటును నివారించడమే లక్ష్యంగా జనవరి మాసంలో జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు లో తీసుకోవాల్సిన కార్యాచరణ పై హైదరాబాద్ లోని సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి లతో కలసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గత సంవత్సరం రాష్ట్రంలో 25,934 రోడ్డు ప్రమాదాలు జరగగా, 7949 మరణాలు జరిగాయని, ప్రమాదాలకు ప్రధాన కారణం రోడ్డు నిబంధనలు ఉల్లంఘించి రాష్ డ్రైవింగ్ , డ్రైవర్ నిరక్ష్యం వల్లే జరిగినట్లు గుర్తించామని పేర్కొన్నారు. ప్రమాదాలను నివారించడానికి రోడ్డు నిబంధనల విషయంలో కఠినంగా వ్యవహరిస్తూ రోడ్డు నిబంధనలపై ప్రజలకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల పై అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. రోడ్డు సేఫ్టీ పై ప్రతి జిల్లాలో ఏర్పడిన రోడ్ సేఫ్టీ కమిటీ లు ఈ నెలాఖరులోపు సమావేశాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ లకు సూచించారు. దీనిలో జిల్లా కలెక్టర్ చైర్మన్ గా ఆర్ అండ్ బి అధికారి కన్వీనర్ గా ఉంటారని, ఇందులో రవాణా శాఖ , ఆర్టీసీ , విద్యా శాఖ అధికారులు , పోలీస్ , ట్రాఫిక్ , ఇతర విభాగాల అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ప్రతి జిల్లాలో రోడ్ భద్రతా ఫోర్స్ వాలంటీర్ బృందాలను ఏర్పాటు చేసి అన్ని గ్రామాల్లో ,పాఠశాలల్లో అధికారులతో కలిసి ఈ టీం అవగాహన కల్పించాలని ఆదేశించారు. పాఠశాలల్లో రోడ్డు నిబంధనలపై పిల్లలకు అవగాహన కల్పించడానికి ఏర్పాటు చేస్తున్న చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్ లు చొరవ తీసుకోవాలని సూచించారు. యూనిసెఫ్ సహకారంతో విద్యార్థులకు ట్రాఫిక్ అవేర్నెస్ పై పాఠ్యాంశాలు చేర్చడం జరుగుతుందని తెలిపారు. కొత్త వాహనాలు రిజిస్ట్రేషన్ చేసుకునేవారికి ,డ్రైవింగ్ లైసెన్స్ పొందిన ప్రతివారికి రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రమాదాలు జాతీయ రహదారుల పైనే అధికంగా అవుతుండడంతో రాత్రి వేళ వాహనాల పార్కింగ్ , వాహనాల బ్రేక్ డౌన్ సమయంలో రేడియం రిఫ్లెక్టర్లు ఉండేలా చూసుకోవాలని, వాహనదారుల్లో క్రమశిక్షణ పెంచడానికి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రధాన రహదారుల్లో ప్రధాన నగరాల్లో ఎన్ఫోర్స్మెంట్ చేసి నిబంధాలను ఉల్లగించే వారికి చలానా లు , వాహనదారులు హెల్మెట్ లు ధరించేలా చేయడం ,సీటు బెల్ట్ పెట్టుకునే విధంగా చేయడం , ట్రిపుల్ రైడింగ్,మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపేవారిపై చర్యలు తీసుకోవడం చేయడం వల్ల ప్రమాదాలు తగ్గించవచ్చని పేర్కొన్నారు రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులకు గోల్డెన్ అవర్ లో చికిత్స అందించే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన క్యాష్లెస్ ట్రీట్మెంట్ సమర్థవంతంగా అమలు చేస్తుందని, దీని ద్వారా బాధితుడికి ఏడు రోజుల్లో లక్షా 50 వేల వరకు ఉచితంగా అందజేయబడుతుందన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ సహాయం అందించిన వాహనదారులను ప్రోత్సహించడానికి రహవీర్ గుడ్ సమర్థన్ స్కీమ్ ద్వారా 25 వేల క్యాష్ అవార్డు తో అందించే పథకం రాష్ట్రంలో త్వరలోనే ప్రారంభం కానుందని తెలిపారు. 2026 జనవరి లో జరిగే రోడ్డు భద్రతా మాసోత్సవాలు హెల్మెట్ బైక్ ర్యాలీలు , వాక్ థన్ పరుగులు , రంగోలి ముగ్గుల పోటీలు , రోడ్డు భద్రత ప్రతిజ్ఞలు , ఆరోగ్య శిబిరాలు , రక్తదాన శిబిరాలు ,మోటార్ సైకిల్, చిన్న హెల్మెట్ స్టిక్కర్ అతికించడం ద్వారా అవగాహన కల్పించడం , కారు విండ్ స్క్రీన్‌కు చిన్న సీట్ బెల్ట్‌ను అతికించడం ద్వారా అవగాహన కల్పించడం ,అన్ని పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు - సమావేశాలు, వ్యాస రచన పోటీలు, డ్రాయింగ్ పోటీలు, వక్తృత్వ పోటీలు, రోడ్లపై ఎన్ సీసీ బృందాల ద్వారా అవగాహన ,ఆడియో విజువల్ మార్గాల ద్వారా అవగాహన ,స్థానిక రేడియో, సిటి కేబుల్స్‌లో రోడ్డు భద్రతపై చర్చలు ,సినిమా థియేటర్లలో అవగాహన స్లైడ్‌లు, వీడియోలు ,హోర్డింగ్‌ల ద్వారా అవగాహన ,కళాకారుల బృందాల చేత అవగాహన ఆర్టీసీ బస్సు కండక్టర్ల ద్వారా కరపత్రాల పంపిణీ, బస్టాండ్లలో హోర్డింగ్‌లు, డిస్‌ప్లేలు, అనౌన్సర్‌ల ద్వారా అవగాహన ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ లకు సూచించారు. అధిక-ప్రమాదకర కారిడార్లు ,బ్లాక్ స్పాట్ లని గుర్తించి వాటిని తొలగించాలన్నారు.అవసరమైన చోట ప్రధానంగా రోడ్డు కూడళ్లలో సంకేతాలను ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవం కార్యక్రమంలో మంత్రులు , ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు, ఐఏఎస్ లు , ఐపీఎస్ లు , ఆర్టీఏ మెంబర్లు , నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచ్ లు, వార్డు మెంబర్లు అవగాహన కార్యక్రమంలో పాల్గొనేలా రవాణా శాఖ ,పోలీస్ ,ఆర్టీసీ ,ఇతర విభాగాల అధికారులు సమన్వయం చేసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఈ సమావేశంలో చీఫ్ సెక్రెటరీ కె. రామకృష్ణా రావు మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి కింది స్థాయి నుండి రాజధాని వరకు విస్తృత అవగాహన ద్వారానే మరణాల రేటు తగ్గించవచ్చని సూచించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ఓవర్ లోడ్ విషయంలో కఠినంగా వ్యవహరించాలని, ఇటీవల ప్రమాదాలకు ప్రమాద కారణం ఓవర్ లోడ్ వల్లే అని సూచించారు. ప్రజల ఆస్తి ప్రాణ నష్టాలను కాపాడే బాధ్యత మన అందరి పై ఉందని, జిల్లా కలెక్టర్ లు రోడ్ సేఫ్టీ కమిటీ లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి రవాణా శాఖ ఏర్పాటు చేసే కార్యాచరణలో పాల్గొనాలని ఆదేశించారు. సమీక్షా సమావేశంలో స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్,రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి, జిల్లా కలెక్టర్ లు , అడిషనల్ డీజీ లా అండ్ ఆర్డర్ మహేష్ భగవత్ , ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి,ఎంజేపి సెక్రటరీ సైదులు ,నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులు ,వివిధ సంక్షేమ శాఖ అధికారులు ,రవాణా శాఖ అధికారులు , పోలీస్ ,ట్రాఫిక్ , ఆర్ అండ్ బి, విద్యా శాఖ అధికారులు పాల్గొన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా పీడీ భరద్వాజ్, అధికారి లింగయ్య, ఆర్ అండ్ బీ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. చింతగట్టు ఓఆర్ఆర్ కింద వరద నీటితో ఏర్పడుతున్న ఇబ్బందులు, హసన్పర్తి పెద్ద చెరువు మూలమలుపు రహదారి, రోడ్డు భద్రత మాసోత్సవాలు, తదితరాంశాలపై అధికారులతో కలెక్టర్ స్నేహ శబరీష్ చర్చించారు.

# తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయ విద్యార్థుల సమ్మేళనం విజయవంతం చేద్దాం

**తెలంగాణలోని ప్రతి విశ్వవిద్యాలయానికి 1000 కోట్లు కేటాయించాలి**

**మాచర్ల రాంబాబు ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి**



**కేయు క్యాంపస్ : (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయంలో ఈ నెల 22,23వ తేదిలలో ఎబివిపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయ విద్యార్థుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. శనివారం మధ్యాహ్నం 12 గంటలకు కాకతీయ విశ్వవిద్యాలయంలోని ఆడిటోరియం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని అన్నారు. ఎబివిపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విశ్వవిద్యాలయ విద్యార్థుల సమ్మేళనానికి రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల నుండి దాదాపు 1000 మంది విద్యార్థులు ఈ సమ్మేళనంలో పాల్గొంటారని తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సభల్లో జాతీయ విద్యా విధానం లో వస్తున్న మార్పుల పై అవగాహన పెంపొందించడం తో పాటు రాష్ట్రంలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ విద్యార్థి, నిరుద్యోగ వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ప్రభుత్వ దమనకాండను విద్యార్థి లోకానికి తెలియపరుస్తుమన్నారు.అదే విధంగా దేశంలో, ప్రపంచంలో నెలకొన్న అనేక సామాజిక సమస్యల పట్ల గ్రూప్ ల వారిగా విద్యార్థులతో చర్చల్లో పాల్గొని అవగాహన కల్పించి విద్యార్థి లోకాన్ని చైతన్యవంతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలక్రిష్ణ రెడ్డి, గౌరవ అతిథిగా కే.యూ వీ.సీ కర్నాటి ప్రతాప్ రెడ్డి, ఎబివిపి అఖిల భారత సహ సంఘటన మంత్రి బాలక్రిష్ణ జీ, తెలంగాణ ప్రాంత ప్రముఖ్ డాక్టర్ మాసాడి బాబురావు, క్షేత్ర సంఘటన కార్యదర్శి చిరిగే శివకుమార్ లు పాల్గొంటారని తెలిపారు.ప్రతి విశ్వవిద్యాలయానికి 1000కోట్లు కేటాయించాలి. తెలంగాణలో ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధి కి రాష్ట్ర ప్రభుత్వం 1000 కోట్లు కేటాయించాడాన్ని స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కాకతీయ యూనివర్సిటీ తో పాటు మిగిలిన అన్ని సంప్రదాయా యూనివర్సిటీల్లో బడుగు, బలహీన, అణగారిన విద్యార్థులే విద్యను అభ్యసిస్తున్నారు కానీ ఆ యూనివర్సిటీ ల్లో మౌళిక వసతులు కరువై విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రతి విశ్వవిద్యాలయానికి 1000కోట్లు కెటాయించి యూనివర్సిటీలను అభివృద్ధి పరచాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే కాలంలో ఎబివిపి ఆధ్వర్యంలో విద్యార్థి ఉద్యమాలు నిర్వహించి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కే.యూ ఎబివిపి అధ్యక్షులు ఉబ్బటి హరికృష్ణ, కార్యదర్శి జ్ఞానేశ్వర్, పూర్వ రాష్ట్ర కార్యదర్శి అంబాల కిరణ్, వరంగల్ మహా నగర ఉపాధ్యక్షులు డాక్టర్ ఆగపాటి రాజ్ కుమార్, మహిళా విభాగం అధ్యక్షురాలు సరయి, కార్యదర్శి వీక్షిత, ధనలక్ష్మి, సాయి, అఖిల్, క్రాంతి వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాలలో మెగా వైద్య శిబిరం నిర్వాణం!



**హనుమకొండ : (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శనివారం చెవు, ముక్కు, గొంతు సంబంధిత వ్యాధుల పరిశీలనకు మెగా ఆరోగ్య శిబిరాన్ని ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ తీగల ఉదయ్ కుమార్ రెడ్డి నేతృత్వంలోని వైద్య బృందం కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, బోధేతర సిబ్బందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు, సలహాలు అందించారు.ఈ ఆరోగ్య శిబిరాన్ని కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ శరీరంలో చెవు, ముక్కు, గొంతు అత్యంత కీలకమైన అవయవాలుగా పేర్కొన్నారు. పర్యావరణ కాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో ఈ అవయవాలపై ప్రభావం అధికంగా ఉంటుందని తెలిపారు. అందువల్ల ప్రతి ఒక్కరు చెవు, ముక్కు, గొంతు ఆరోగ్య పరిరక్షణపై అప్రమత్తంగా ఉండాలని, కాలానుగుణంగా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక సమస్యలను ముందుగానే గుర్తించి నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తీగల ఉదయ్ కుమార్ రెడ్డి వైద్య బృందంలోని ఇతర వైద్యులు సమగ్రంగా పరీక్షలు నిర్వహించగా కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం అధికారులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్రీలత, డాక్టర్ చందర్, వైద్య బృందం చిట్టి, మల్లికార్జున్, శివకుమార్, సునీత, నరేష్ సమన్వయ బాధ్యతలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది ఈ శిబిరానికి హాజరై వైద్య సేవలు పొందడంతో శిబిరం అత్యంత ప్రయోజనకరంగా ఉపయోగపడింది.

# పద్దెనిమిదేళ్లుగా అక్కడే తిష్ట...?

**మల్లన్న ఆలయం నుంచి కదలంటున్న జూనియర్ అసిస్టెంట్**

**మల్లన్న ఆలయంలో మాయదారి లెక్కలు మాయమవుతున్న పైసలు**

**పెన్సిల్తో రాసుట్లో గొప్పోడు ఆగంచేసుట్లో అగ్రకిరణుడు**

**కోట్లదందాకెగభడి మల్లన్న కొంపముంచుతున్నాడు.**

**రాజకీయ నాయకులతో లింకులు ప్రశ్నిస్తేదాడులు అధికారి ముసుగులో కాంట్రాక్టర్ అవతారం**

**డీసీఆర్ రికార్డులెలా మారుతున్నాయి పైసలు ఆగమవుతున్నాయి.**

**ఆలయంలో మాయ చేస్తున్న చెక్కుచెదరని జూనియర్ అసిస్టెంట్ కుర్చీ**

**ఐనవోలు: (జై భీమ్ ప్రతినిధి)**

ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో గత పద్దెనిమిదేళ్లుగా జూనియర్ అసిస్టెంట్ ఎక్కడకు కదలంటున్నాడు%ౌ% ఇన్ని సంవత్సరాలుగా ఈ ఆలయంలో తిష్ట వేసిన ఆయన తమ ఇష్టారాజ్యాంగ వ్యవహరిస్తున్నారట.ఈవో లు ఎందరు మారిన ఇతర ఉద్యోగులు బదిలీపై వేరేచోటికి వెళ్తున్న ఇక్కడ పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ మాత్రం ఇక్కడే పాతుకుపోయి ఎవరినైనా శాసించే స్థాయికి ఎదిగారట.. ఈయనను ప్రశ్నించే ధైర్యం ఈ ఆలయానికి వచ్చిన ఈవో సైతం ఎవరు చేయడం లేదంటే వీరు ఈ ఆలయంలో ఎంతటి బలంగా తిష్ట వేశారో అర్థం అవుతుందని పలువురు అంటున్నారు. సిబ్బంది ల హాజరు నుంచి అర్చకుల హాజరు శాతం వరకు అన్ని మెయింటైన్ చేస్తూ అందినకాడికి దండుకుంటున్నారనే ఆరోపణలు సైతం ఈయనపై ఉన్నాయి.

**పైరవీలు ఘనం..**

శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో ఏండ్ల కొద్దీ తిష్ట వేసిన జూనియర్ అసిస్టెంట్ తమను ఎక్కడకు ఎవరు బదిలీ చేయకుండా మంత్రి స్థాయిలో పైరవీలు చేస్తున్నట్లు తెలిసింది. తమను ఎక్కడకు బదిలీ చేయకుండా ఓ ప్రజాప్రతినిధికి అడిగింది సమర్పించుకొని బదిలీ ఎప్పటికీ చేయకుండా ఆపుకున్నారట.ఈ ప్రజాప్రతినిధి అండదండలతో వీరు ఇక్కడ పెత్తనం చేలాయిస్తున్నట్లు తెలిసింది.

**ఎందుకింత ?**

ఏండ్ల కొద్దీ ఆలయంలో పాతుకుపోయిన ఈ జూనియర్ అసిస్టెంట్ ఇక్కడే ఉండేందుకు పట్టుబట్టడానికి అనేక కారణాలు ఉన్నాయట. ఈ ఆలయంలో తరుచుగా వచ్చే కాంట్రాక్ట్ లు బినామీ పేర్లపై వారే దక్కించుకుంటారట. అంతేకాదు హాజరు శాతం తక్కువగా ఉన్న సిబ్బంది హాజరు శాతం పెంచేందుకు బాగానే డిమాండ్ చేసి ముక్కుపిండి మరీ వసూలు చేస్తారట. ఇక్కడి నుంచి బదిలీ పై వెళితే ఈ అదనపు ఆదాయానికి గండి పడుతుంది కనుక ఇక్కడనుంచి ఏమాత్రం కలదలకుండా ఏండ్లు గడిచిన ఇక్కడే నౌకరి చేస్తూ అధికారులను సైతం శాసించే స్థాయికి ఈ జూనియర్ అసిస్టెంట్ ఎదిగిపోయారట.. ఆలయంలో విధుల నిర్వహణలో సైతం వీరి ఇష్టారాజ్యమే నడుస్తుందట.. ఇష్టం ఉంటే చేస్తారు లేదంటే రేపు మాపు అంటూ కాలం గడుపుతు అధికారులు చెప్పిన మాటలను సైతం వీరు పెడచెవిన పెడతారట. అవును మరి సంవత్సరాలకొద్దీ ఒకే చోట ఉద్యోగం చేస్తూ తిష్ట వేస్తే ఇలాగే ఉంటుందని గ్రామంలోని కొంతమంది ఆయన గురించి కామెంట్ చేస్తున్నారు. పైస్థాయిలో సంబంధాలు ఉన్నాయని వారి ఇష్టారీతిన ప్రవర్తిస్తున్నారని అంటున్నారు. మరి మల్లన్న ఆలయంలో పాతుకుపోయిన ఈ జూనియర్ అసిస్టెంట్ ను ఉన్నతాధికారులు బదిలీ చేస్తారా.. లేక పైరవీలకు తల్లొగ్గి ఇంకా ఎన్ని సంవత్సరాలు ఐయిన ఇక్కడే కొనసాగిస్తారా ? చూడాలి.

**సారో నేను కదలా....సౌలతులు బాగున్నాయి.. అతి త్వరలో..**

# రౌడీయిజం చేస్తే..యోగీ బాట పడతాం





**కాలుకు కాలు..చేయికి చేయి తీస్తాం**
**రాజకీయం చేయాల్సి వస్తే వెనక్కి తగ్గం**
**ప్రజల కోసం కూటమిగా కలసి సాగుతున్నాం**
**మీ ఉడత బెదిరింపులకు భయపడేది లేదు**
**వైకాపా నేతలకు డిప్యూటి సిఎం పవన్ ఘాటు హెచ్చరిక**
**పొట్టి శ్రీరాములు జలధార పథకానికి పెరవలిలో శ్రీకారం**

**కాకినాడ,డిసెంబర్20(జై భీమ్ న్యూస్) :**

వైకాపా రౌడీలకు యోగి ఆదిత్యనాథ్ వంటి ట్రీట్‌మెంట్ ఇవ్వాల్సి ఉందని డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ హెచ్చరించారు. ప్రాజెక్టు ఎందుకు ఆలస్యమవుతుందంటూ వైకాపా నేతలు ఆరోపణలు చేస్తున్నారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడూ బెదిరింపులకు భయపడలేదు. దౌర్జన్యాలకు దిగుతూ మళ్లీ వస్తామంటూ దిగజారి మాట్లాడుతున్నారు. రెండు రోజులు కిరాయి గూండాలు, రౌడీల వివరాలు ఆరా తీస్తే పరిస్థితి తెలుస్తుంది. రౌడీలపై రాజకీయ నిర్ణయం తీసుకుంటే మళ్లీ ఇలాంటి మాటలు రావు. ఆరోపణలు చేసేవారిని హెచ్చరిస్తున్నా.. రాజకీయ నిర్ణయం వరకూ తీసుకెళ్లొద్దు. అధికారం ఉన్నా.. లేకపోయినా.. పవన్ ఎప్పుడూ పవన్‌లానే ఉంటాడని ఘాటు హెచ్చరికలు చేశారు. బూర్గుల రామకృష్ణారావు, పొట్టి శ్రీరాములు ఎప్పుడూ తన గుండెల్లో ఉంటారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం పెరవలిలో అమరజీవి జలధార పథకానికి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుకు 5 జిల్లాల పరిధిలో రూ.7,910 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా 1.20 కోట్ల మంది దాహార్తి తీర్చాలన్నది లక్ష్యమన్నారు. ఎక్కువ తీర ప్రాంతాలు కలిపేలా ప్రాజెక్టు రూపకల్పన చేసినట్లు చెప్పారు. 2027 నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో సాగుతున్నట్లు వివరించారు. పెరవలిలో నిర్వహించిన సభలో వైసీపీపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిప్పులు చెరిగారు. వైసీపీ నాయకులు చేసిన వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అధికారంలో ఉండగా వైసీపీకి భయపడేదిలేని, పదేళ్లుగా పార్టీ పెట్టి కూడా వెనక్కు తగ్గానని జనసేన అధినేత చెప్పుకొచ్చారు. సీట్లు అమ్ముకున్నానని తనపై విమర్శలు గుప్పించారన్న పవన్.. ప్రజల కోసమే సీట్లు తగ్గించుకున్నానని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం పోరాడిన బూర్గుల రామకృష్ణ రావు, పొట్టి శ్రీరాములే తనకు స్ఫూర్తి అని ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. విభజన వల్ల నష్టపోయాం.. ఇక నష్టపోకూడదనే మేమంతా ఏకమయ్యాం. ఎవరి ప్రాణ త్యాగంతో రాష్ట్రం ఏర్పడిందో వారిని స్మరించు కోవడం మన ధ్యేయం. త్యాగజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి దండ వేద్దామంటే ఎక్కడా విగ్రహం కనిపించలేదు. రాష్ట్రం కోసం త్యాగం చేసిన వ్యక్తిని నెల్లూరు జిల్లాకు పరిమితం చేశాం. ప్రధానిమంత్రికి ప్రపంచమంతా శత్రువుల్లా తయారయ్యారు. కొన్ని పరిణామాల వల్ల ఆయన నా సభలకూ రావడానికి ఇబ్బంది పడుతున్నారు. తెలుగు జాతి, తెలుగు ఆత్మగౌరవం అని మొదటిసారి మాట్లాడిన వ్యక్తి పొట్టి శ్రీరాములు. డొక్కా సీతమ్మ కులం చూడలేదు. అమ్మా.. ఆకలి అంటే అన్నం పెట్టారు. చిన్న పిల్లలకు గుర్తుండిపోయేలా మధ్యాహ్న భోజన పథకానికి ఆమె పేరు పెట్టాం. రాష్ట్రానికి మంచి స్పందన జరగాలనే నేను తగ్గి, కూటమితో కలిశాను' అని పవన్ పేర్కొన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో వాటర్ గ్రిడ్ పథకం చేపట్టామని ఈ సందర్భంగా పవన్ అన్నారు. 'అక్వా కల్చర్ వలన భూగర్భ జలాలు కలుషితమయ్యాయంటే నవ్వాలో, ఏడవాలో తెలియడం లేదు. రూ.7,500 కోట్లతో స్వచ్ఛమైన తాగునీరు రాష్ట్రంలో అందరికీ అందిచాలని నిర్ణయించాం. మీరు అధికారంలో ఉన్నప్పుడు మీకు నేను భయపడలేదు. మీ దౌర్జన్యాలకు భయపడలేదు. అధికారంలోకి వస్తే చంపేస్తాం.. అంటే ఏం మాట్లాడతాం. సిగ్గుందా అలాంటి మాటలు మాట్లాడడానికి? మేము అధికారంలోకి వస్తే కాంట్రాక్టర్లను జైలులో వేస్తామంటున్నారు. అలాంటి వారికి పవన్ కళ్యాణ్ భయపడడు. వారి వెనుక రౌడీలు ఉంటారని అధికారులు భయపడుతున్నారు. అటువంటి రౌడీలకు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌లా.. కాలికి కాలు, చెయ్యికి చెయ్యి అనేలా ట్రీట్మెంట్ ఇస్తే.. వారంతా కకావికలం అయిపోతారు. మేమంతా కూర్చుని ఒక నిర్ణయం తీసుకుంటే వారు ఏమైపోతారు? పద్ధతులు మార్చుకోండి అంటూ హెచ్చరించారు. గీతలు దాటి మాట్లాడొద్దు. అలా మాట్లాడితే.. వారి చేతుల్లో గీతలు తీసేస్తాం. పాత పద్ధతిలోనే మేముంటామని వైసీపీ నేతలు అంటే.. నేను విసిగిపోయాను. అలాంటి వారి ప్రాణాలకు గ్యారంటీ లేదు. అడ్డగోలుగా వెళతామంటే.. రోమం రోమం తీసేసి కూర్చోబెడతాం. నాయకులు చేసే పాపాలకు ప్రజలు ఇబ్బందులు పడాలా? అని ప్రశ్నించారు. కులాల సమూహం అని కొట్టుకుంటున్నారే గానీ.. సమూహంగా మన దేశం కోసం మాట్లాడడం లేదు' అని జనసేన అధినేత పవన్ పేర్కొన్నారు.

## విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రతే లక్ష్యం

**తాళ్లపాలెంలో ముస్తాబుకు చంద్రబాబు శ్రీకారం**





**అనకాపల్లి,డిసెంబర్20(జై భీమ్ న్యూస్):**

పిల్లల బంగారు భవిష్యత్తుకు తనది బాధ్యత అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లా తాళ్లపాలెంలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటించారు. అక్కడి గురుకుల పాఠశాలలో 'ముస్తాబు' కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులతో మాట్లాడి వివిధ అంశాలపై చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో శనివారం ముస్తాబు కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అవగాహన పెంచేలా దీన్ని చేపట్టారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో అమలు చేస్తున్నారు. మరోవైపు చంద్రబాబు తాళ్లపాలెంలో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి కాలినడకన వెళ్లి గ్రామంలో స్వచ్ఛత పనులను పరిశీలించారు. అంతకు ముందు తాళ్లపాలెం వచ్చిన చంద్రబాబుకు తెదేపా నాయకులు ఘన స్వాగతం పలికారు. హెలిప్యాడ్ వద్ద ఆయనకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు, హోం మంత్రి అనిత, అనకాపల్లి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి తదితరులు స్వాగతం పలికారు. తాళ్లపాలెం సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలకు చేరుకున్న సీఎం.. అక్కడి విద్యార్థినులతో మాటామంతి నిర్వహించారు. రెసిడెన్షియల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ముస్తాబు కార్నర్‌ను పరిశీలించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. అల్లూరి జిల్లా కలెక్టర్ ఒక మంచి కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారని తెలిపారు. ముస్తాబు కార్యక్రమం ద్వారా కొత్త విధానం తెచ్చారన్నారు. మంత్రి నారా లోకేష్, అలాగే మంత్రులు మంచి కార్యక్రమాలు తీసుకొచ్చారని అన్నారు. పిల్లల బంగారు భవిష్యత్ బాధ్యత తనది అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇక విద్యార్థినిలతో మాటామంతిలో భాగంగా సీఎం ముందు విద్యార్థిని గుణ శ్రీవల్లి మాట్లాడింది. ముస్తాబు కార్యక్రమం చాలా మంచి కార్యక్రమని. పరిశుభ్రత పెంపోందించే కార్యక్రమమని పేర్కొంది. సొషల్ వెల్ఫేర్ స్కూల్ ప్రిన్సిపాల్ కావాలని ఉందని ఈ సందర్భంగా శ్రీవల్లి తన గోల్‌ను సీఎం ముందు తెలియజేసింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లలో ముస్తాబు కార్యక్రమం నేటి నుంచే అమలుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అవగాహన పెంచేలా ముస్తాబు కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టింది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో కూడా దీనిని అమలు చేసేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది.

## సంక్రాంతి కల్లా 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

**ఇప్పటికే 28లక్షల34 వేల మెట్రిక్ టన్నులు పూర్తి**
**మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి**



**విజయవాడ,డిసెంబర్20(జై భీమ్ న్యూస్):**

రాష్ట్ర వ్యాప్తంగా నేటి వరకు 28లక్షల34 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. సంక్రాంతి కల్లా 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. కృష్ణా జిల్లాలోని తోట్లవల్లూరు మండలంలో మంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం పర్యటించారు. పామర్రు ఎమ్మెల్యే కుమార్ రాజాతో కలిసి తోట్లవల్లూరు గ్రామంలోని రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోత కోసి కుప్ప నూర్పుడి చేస్తున్న రైతులు.... కల్లాల్లో ధాన్యం ఆరబోసిన రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రైతు సమస్యలను తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నామని తెలిపారు. రైతుకు మేలు జరగాలని కూటమి ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. పొరపాట్లు జరిగితే సరిదిద్దుకుంటామని.. అవి పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఎప్పటికప్పుడు రైతాంగ సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తున్నామన్నారు. రికార్డు స్థాయిలో కృష్ణా జిల్లాలో మొట్టమొదటిసారి 11 ట్రైన్లు పెట్టి ధాన్యం ఇతర జిల్లాలకు తరలించారని తెలిపారు. జిల్లాలో మిల్లుల సామర్థ్యం తక్కువగా ఉండడంతో రాష్ట్రంలో 106 మిల్లుల నిర్వాహకులు కృష్ణాజిల్లాలో ధాన్యం కొనుగోలు చేసేలా వేసులుబాటు కల్పించామని చెప్పారు. భారీ ఎత్తున జరిగిన ధాన్యం సేకరణ కార్యక్రమాన్ని రైతాంగాన్ని వివరించాలని ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ధాన్యం రైతులు ప్రభుత్వానికి అమ్మితే కనీస మద్దతు ధర తప్పక అందుతుందని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలులో రైతుకు సహాయంగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని అన్నారు. 24 గంటల్లోపే విక్రయించిన ధాన్యం నగదును రైతు ఖాతాలో జమ చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

## శ్రీశైలంలో అన్యమతం అపచారం

**రీల్స్ చేసినా కఠిన చర్యలు తప్పవు**
**హెచ్చరికలు జారీ చేసిన దేవస్థానం ఇవో**

**శ్రీశైలం,డిసెంబర్20(జై భీమ్ న్యూస్):**

ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీశైలం శ్రీ భ్రమరాంబమల్లికార్జున స్వామి దేవాలయంలో అన్యమత ప్రార్ధనలు, బోధనలు, రీల్స్ చేయడంపై దేవస్థానం కఠిన ఆంక్షలు విధించింది. దేవాలయంలో ఇలాంటివి చేయడం నేరమని.. చట్టరీత్యా చర్యలు తప్పవి దేవస్థానం ఈవో శ్రీనివాస్ రావు హెచ్చరించారు. శ్రీశైలం క్షేత్ర పరిధిలో ప్రత్యక్షంగా, పరోక్షంగా అన్యమత ప్రార్ధనలు చేయటం, ప్రచారాలు నిర్వహించటం నిషేధమని తెలిపారు. అన్యమత బోధనలకు సంబంధించిన కరపత్రాలను, పుస్తకాలను పంచటం, అన్యమతాలకు సంబంధించిన కార్యక లాపాలను నిర్వహించటం చట్టరీత్యా నేరమని అన్నారు. శ్రీశైలం దేవస్థాన అధికారుల ముందస్తు అనుమతి లేకుండా వీడియోలు తీయడం, డ్రోన్లు ఎగురవేయడం, సోషల్ మీడియాలో వ్యక్తిగత రీల్స్‌ను ప్రచారం చేయడం కూడా నిషేధమని స్పష్టం చేశారు. క్షేత్ర పరిధిలో ధూమపానం, మద్యపానం సేవించటం, జూదం ఆడటం, మాంసాహారాలు సేవించడం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటం కూడా చట్ట రీత్యా నేరమే అని అన్నారు. దేవాదాయ ధర్మాదాయ నిబంధనలను ఉల్లంఘించి, చట్ట విరుద్ధంగా వ్యవహరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శ్రీశైలం ఆలయానికి వచ్చే భక్తులు ఈ నిబంధనలను పాటించి దేవస్థానం వారికి సహకరించాలని ఈవో శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. ఇటీవల ఓ యువతి శ్రీశైలం దేవాలయం ప్రాంగణంలో రీల్స్ చేయడం సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. శ్రీశైలం ఆలయ నిబంధనలు ఉల్లంఘించారని, భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా రీల్స్ చేశారంటూ నెటిజన్లు, భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే తనపై వచ్చిన ట్రోల్స్‌పై స్పందించిన యువతి.. తాను సాంప్రదాయంగానే చీర కట్టుకుని రీల్స్ చేశానని, శ్రీశైలం ఆలయంలో రీల్స్ చేయలేదని చెప్పుకొచ్చింది. తప్పైతే క్షమించండి అంటూ యువతి వీడియోను డిలీట్ చేసింది. ఈ క్రమంలో మరెవ్వరూ కూడా ఇలాంటివి చేయకుండా ఉండాలని ఈవో శ్రీనివాసరావు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## బిఆర్ఎస్ పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం ఏముంది

**హైదరాబాద్,డిసెంబర్20(జై భీమ్ న్యూస్):** పసలేని, తెలివి తక్కువ వాళ్ళు బీఆర్ఎస్‌తో బీజేపీకి పొత్తు ఉందని మాట్లాడుతారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ఎవరితో బీజేపీ పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ.. కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై అడిగితే తప్పేంటి ప్రశ్నించారు. గతంలో సోనియా గాంధీ ఆరోగ్య పరిస్థితిపై కూడా అడిగారని గుర్తుచేశారు. పసలేని వాళ్లు తమ మీద ఆరోపణలు చేస్తే జవాబు చెప్పాల్సిన అవసరం లేదన్నారు.రాజకీయ విమర్శలు మాని ప్రజలకు మేలు చేసే పనులు చేయాలని హితవుపలికారు. ఆదాయం వ్యక్తిగత అవసరాల కోసం జీహెచ్ఎంసీలో మునిసిపాలిటీలు , కార్పొరేషన్ల విలీనం చేశారని.. దీనిపై మొదటి నుంచి బీజేపీ అభ్యంతరం చెబుతోందన్నారు. గ్రామాల్లో గెలిచిన సర్పంచ్‌లను డబ్బు ఆశ , ఇతర అంశాలను సాకుగా చూపి కాంగ్రెస్‌లోకి రావాలని కోరుతున్నారని మండిపడ్డారు. గ్రామ పంచాయితీలకు రాష్ట్ర ప్రభుత్వం చేసేది ఏం ఉండదన్నారు. గ్రామంలోని ప్రతి అభివృద్ధికి కేంద్ర నిధులే ప్రధానమని స్పష్టం చేశారు. బీజేపీలో గెలిచిన సర్పంచ్‌లకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధుల మీద అవగాహన ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## అమరజీవి జలధార ఆదర్శప్రాయం

**ఇంటింటికీ మంచినీటి కల సాకారం - ఎక్స్ వేదికగా మంత్రి లోకేశ్ అభినందన**

**అమరావతి,డిసెంబర్20(జై భీమ్ న్యూస్):**

'అమరజీవి జలధార'పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు. ఇంటింటికీ కొళాయి ద్వారా సురక్షితమైన తాగునీరు అందించే లక్ష్యంతో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 'అమరజీవి జలధార' పథకానికి శంకుస్థాపన చేశారని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు స్వచ్ఛమైన జలాలు అందించేందుకు పవన్ కల్యాణ్ చేసిన భగీరథ ప్రయత్నం ఫలించిందని కొనియాడారు.'అమరజీవి జలధార' పథకానికి శ్రీకారం చుట్టి, కూటమి ప్రభుత్వం ఇచ్చిన మరో హామీని నెరవేరుస్తున్న పవన్ కల్యాణ్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. మంగళగిరిలో కృపాసమాజం వారి కృపాప్రాంగణం పున:ప్రతిష్ఠ ఆరాధన కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మీడియాతో లోకేశ్ మాట్లాడారు. నాడు, నేడు, ఎప్పుడూ మంగళగిరి ప్రజల సేవలో అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. అందరం కలిసికట్టుగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమని వ్యాఖ్యానించారు. పరీక్ష పెట్టే దేవుడు.. వాటిని జయించే శక్తి కూడా ఇస్తారని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

## బంగ్లాలో హిందువులపై నరమేధం

**ఈ ఘటనలపై మౌనం వహించరాదు**
**ఎక్స్ వేదికగా మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఆందోళన**

**విశాఖపట్నం,డిసెంబర్20(జై భీమ్ న్యూస్) :**

బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులపై భారతదేశం అంతటా తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ఘటనలు మానవ హక్కుల ఉల్లంఘనగా భావిస్తూ వివిధ వర్గాలు గట్టిగా నిరసన వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా సోషల్ మీడియా వేదికగా సామాన్య ప్రజల నుంచి రాజకీయ నాయకుల వరకు పలువురు ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నారు. హిందువులపై జరుగుతున్న హింసను అరికట్టాలని, బాధితులకు రక్షణ కల్పించాలనే డిమాండ్‌లు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఎక్స్ వేదికగా స్పందించారు. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న ఘటనలను తప్పుబట్టారు. అక్కడ హిందువులపై జరుగుతున్న దాడులను 'నరమేధం'గా అభివర్ణిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న నరమేధంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం హిందువుల మీద జరుగుతున్న దాడులు నరమేధాన్ని ఖండించని వారు భారతీయులేనా? అని ప్రశ్నించారు. ఈ దాడులపై ఖండించని వారికి రాజకీయ పార్టీలకు భారతదేశంలో ఉండే నైతిక హక్కు ఉందా? అని నిలదీశారు. వీటిని ఖండించలేని వారిని మనమే దేశం నుంచి బహిష్కరిస్తామని విజయసాయిరెడ్డి హెచ్చరించారు. మొత్తంగా బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడుల అంశం భారత దేశవ్యాప్తంగా పెద్ద చర్చకు దారితీసింది.

# రాష్ట్రంలో వైద్య విద్య ప్రమాణాల పెంపు

**పీజీ, సూపర్ స్పెషాలిటీ సీట్ల సంఖ్య పెంపుదల**

**ఆదేశాలు జారీ చేసిన వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర**

**హైదరాబాద్,డిసెంబర్20(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రంలో వైద్య విద్య ప్రమాణాల పెంపు, పరిశోధనలకు పెద్దపీట వేస్తూ వైద్యారోగ్య శాఖ కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో పీజీ, సూపర్ స్పెషాలిటీ సీట్ల సంఖ్యను పెంచేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు. మెడికల్ కాలేజీల పనితీరుపై ఎంసీఎంసీ కమిటీలు ఇకపై ప్రతి నెలా నివేదికలు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చే విద్యార్థులకు భాషాపరమైన ఇబ్బందులు లేకుండా 'స్పోకెన్ ఇంగ్లీష్'లో శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఎంబీబీఎస్ ఫస్ట్, సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఇంగ్లీష్ క్లాసులు నిర్వహించడంతో పాటు, ఇందు కోసం ప్రత్యేక టీచర్ల నియామకానికి మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ప్రైవేటు కాలేజీల్లో కన్వీనర్ కోటా విద్యార్థుల నుంచి హాస్టల్, మెస్ పేరుతో అదనపు ఫీజుల వసూళ్లపై నిఘా పెంచాలని ఆదేశించారు. అలాగే ప్రైవేట్ కాలేజీల్లో విద్యార్థుల ఆర్థిక ఇబ్బందులు, యాజమాన్యాల తీరుపై అధ్యయనానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మెడికోల ఆత్మహత్యల నివారణకు కాలేజీల్లో సైకాలజిస్టులు, సైకియాట్రిస్టులతో కౌన్సెలింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పెరిగిన కాలేజీలకు అనుగుణంగా కాళోజీ హెల్త్ యూనివర్సిటీ ఎగ్జామినేషన్ బ్రాంచ్ పటిష్టం చేయడంతో పాటు సిబ్బంది పెంపునకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అంతేకాకుండా హెల్త్ యూనివర్సిటీ సేవలను వేగవంతం చేసేలా కార్యకలాపాలన్నీ పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్ చేయాలని నిర్ణయించారు. అన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో డిజిటల్ క్లాస్ రూమ్స్, లైబ్రరీలు, స్కిల్ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని మంత్రి దామోదర రాజనర్సింహ సూచనలు చేశారు.

# రెండేళ్ల తరవాత వచ్చేది మేమే

**అప్పుడు మిమ్ములను డ్యాన్స్ ఆడిస్తాం**

**కాంగ్రెస్‌పై మాజీమంత్రి తలసాని వ్యాఖ్యలు**

**హైదరాబాద్,డిసెంబర్20(జై భీమ్ న్యూస్):**

కాంగ్రెస్‌లో చేరినా బీఆర్ఎస్‌లోనే ఉన్నామని చెప్పుకునే ఆ పది మంది ఎమ్మెల్యేల జీవితం 'సిగ్గులేని సంసారం'అంటూ బీఆర్ఎస్ సీనియర్ నేత, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శలు చేశారు. శనివారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. స్పీకర్ విచిత్రమైన తీర్పు ఇచ్చారని, ఆ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లో ఉంటే తమతోపాటు వచ్చి కూర్చోవాలని సవాల్ విసిరారు. 'చేర్చుకున్న వాళ్లు మా వాళ్లు కాదు' అని కాంగ్రెస్ చెబుతోందని ఎగతాళి చేశారు. కేసీఆర్.. తెలంగాణ సాధన వల్లే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని, లేకపోతే వారికి పదవులే లేవని తలసాని చెప్పారు. 'ఇంకా రెండేళ్లే... తర్వాత మనమే వస్తాం. ఎలా డ్యాన్స్ ఆడిస్తామో అలా ఆడిస్తాం' అని తలసాని హెచ్చరికలు జారీ చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా సీఎం రేవంత్ రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల హామీతో కాంగ్రెస్ మోసం చేసిందని, సంక్షేమ నిధులు ఎమ్మెల్యేల ఇళ్ల నుంచి వస్తున్నాయా అని ప్రశ్నించారు. సచివాలయం, ప్రజాభవన్ బాగాలేవని కాంగ్రెస్ అంటోంది.. మరి.. రోజూ అక్కడే ఎందుకు కూర్చొంటారని తలసాని ఎద్దేవా చేశారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా ఇలాంటి దరిద్రమైన ప్రభుత్వం చూడలేదని తలసాని అన్నారు. రాష్ట్రంలో 25 ఏళ్ల వరకు కాంగ్రెస్ అనే మాటే రాదని తలసాని జోస్యం చెప్పారు.

# జీరాంజీ బిల్లు వల్ల పేదలకు ఉపయోగం లేదు

**పాత పద్ధతిలోనే ఉపాధి హామీ కొనసాగాలి**

**సిపిఎం నేత బివి రాఘవులు డిమాండ్**

**విజయవాడ,డిసెంబర్20(జై భీమ్ న్యూస్) :**

కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన జీరాంజీ బిల్లు వల్ల పేదలకు ఎటువంటి ఉపయోగమూ లేదని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై దేశ వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. గతంలో ఉన్న ఉపాధిహామీ చట్టాన్ని రద్దుచేసి కొత్తగా జీరాంజీ పథకాన్ని తీసుకొచ్చారని కేంద్ర ప్రభుత్వం తీరుపై విమర్శలు గుప్పించారు. దీనిలో కార్మికులకు గానీ, రాష్ట్రాలకు గానీ ఎటువంటి హక్కులూ లేవన్నారు. గతంలో కనీసం 100 రోజులు పని పేరుతో 50 రోజులన్నా కార్మికులకు ఉపాధి లభించేదని.. ఇప్పుడు కేంద్రం దయాదాక్షిణ్యాలపై ఉండేలా చేశారని విమర్శించారు. ఉపాధి హామీ పథకం వ్యవసాయ పనులకు ఆటంకమని చెబుతున్నారని.. అలాంటిదేమీ లేదని అనేక నివేదికలు, పరిశోధనలు బయటపెట్టాయని రాఘవులు తెలిపారు. గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికుల శ్రమను కార్పొరేట్లు దోచుకునేందుకు ఈ పథకం ఉపయోగపడుతుం దన్నారు. పథకంలో నిధుల వాటా గతంలో కేంద్రానికి 90 శాతం రాష్ట్రానికి 10 శాతం వాటా ఉండేదని.. కానీ, ఇప్పుడు 60:40 శాతంగా మార్చి, రాష్ట్రాలపై భారం మోపుతున్నారని కేంద్ర ప్రభుత్వం తీరును ఎండగట్టారాయన. ఆకలిచావులు, వలసలు నివారించేందుకు ఉపయోగపడిన ఈ చట్టాన్ని రద్దు చేయడం వల్ల మళ్లీ ఆకలిచావులు పెరిగే ప్రమాదం ఉందని రాఘవులు ఆందోళన వ్యక్తం చేశారు. పథకానికి నిధుల కేటాయింపు డిమాండ్‌ను బట్టి కాకుండా.. రాజకీయ అవసరాలకు తగిన విధంగా కేటాయించేలా నిబంధనలు రూపొందించారని రాఘవులు విమర్శించారు. గతంలో కేంద్రం ముందుగానే నిధులు ఇచ్చేదని.. ఇప్పుడు పనిచేసిన తరువాత బిల్లు ఇచ్చేలా పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఉపాధి కల్పనలో ఆలస్యమయితే గతంలో కేంద్రమే పెనాల్టీ చెల్లించేదని.. ఇప్పుడు ఆ బాధ్యతను రాష్ట్రం మీదకు నెట్టేశారని వివరించారు. ఈ అంశంపై రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిడిపి మాట్లాడటం లేదని, ప్రతిపక్షంలో ఉన్న వైసీపీ కూడా గట్టిగా ప్రశ్నించడం లేదని రాఘవులు విమర్శించారు. సెలక్టు కమిటీకి పంపించాలని చెప్పి వైసీపీ చేతులు ముడుచుకు కూర్చుందని.. ఈ రెండు పార్టీలు మోడీని చూసి భయపడుతున్నాయన్నారు. రాష్ట్రంలో ఉన్న మూడు పార్టీలు మోడీతో అనుసరిస్తున్న తీరువల్ల రాష్ట్రానికి తీవ్రనష్టం వాటిల్లుతుందని రాఘవులు ఆందోళన వ్యక్తం చేశారు. రాయలసీమకు అనువుగా ఉండేలా పారిశ్రామిక పాలసీని మార్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రాఘవులు డిమాండ్ చేశారు. రాయలసీమ ప్రాంతంలో గ్రీన్‌ఫీల్డ్ ఇండస్ట్రియల్, ఎలక్ట్రానిక్స్ సిటీ నిర్మించాలన్నారు. అక్కడ పరిశ్రమలకు అనువైన వాతావరణం కూడా ఉందని చెప్పారు.

# పంచాయితీ ఫలితాలలో రేవంత్ డంగ్



**ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు డౌటే**

**కెసిఆర్ ఫీల్డ్‌లోకి రాకున్న అద్భుత ఫలితాలు**

**తాండూరు నియోజకవర్గ సర్పంచ్‌లతో కెటిఆర్**

**హైదరాబాద్,డిసెంబర్20(జై భీమ్ న్యూస్):**

ప్రస్తుత పంచాయితీ ఫలితాలు చూశాక, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు పెడతారని అనుకోవడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.సర్పంచ్ ఎన్నికల ఫలితాలు చూసి ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు పెడతారని అనుకోవడం లేదు.. పంచాయతీ ఎన్నికల ఫలితాల విషయంలో రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో ఐదు నిమిషాలకే మాట మార్చారు అని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కేసీఆర్ కాలు బయట పెట్టకపోయినా గులాబీ సైనికులు అద్భుతంగా పోరాడారు, ప్రభుత్వం భయపడే పరిస్థితి వచ్చింది అని కేటీఆర్ అన్నారు. తమకు ఉన్న హక్కులు, నిధులు, విధుల గురించి కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు తెలుసుకోవాలని కేటీఆర్ సూచించారు. రాజ్యాంగం ప్రకారం ఐదంచెల్లో ప్రభుత్వాలు ఉన్నాయని తెలిపారు. గ్రామ పంచాయతీలకు ఇచ్చే నిధులు సొంత ఆస్తులు, డబ్బులు కావని పేర్కొన్నారు.్గ÷నాన్స్ కమిషన్ ద్వారా జనాభా ప్రాతిపదికన నిధులు ఇస్తారని వివరించారు. బీఆర్ఎస్ హయాంలో్గ÷నాన్స్ కమిషన్ ద్వారా రూపాయి వస్తే.. మరో రూపాయి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని కేటీఆర్ తెలిపారు. గ్రామ పంచాయతీలకు పథకాలను ఆపే శక్తి ఎవరికీ లేదని స్పష్టం చేశారు. తాండూర్ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచ్‌లతో హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వానికి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టే దమ్ము లేదని కేటీఆర్ విమర్శించారు. మాకే నిధులు ఇవ్వడం లేదని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే డైరెక్ట్‌గా చెప్పిండని గుర్తుచేశారు. నిధులు ఇవ్వాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే వరల్డ్ బ్యాంకుకు లేఖ రాసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న చోట అభివృద్ధి అనేది ఉండదని అన్నారు. కేసీఆర్ హయాంలో డంపింగ్ యార్డ్‌లు, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా మైదానాలు ఏర్పాటు చేశారని తెలిపారు. దీనివల్ల 21 జాతీయ పంచాయతీ అవార్డులను తెలంగాణ సాధించిందని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికలు గెలవడం సులభం.. కానీ పంచాయతీ ఎన్నికల్లో గెలవడమే కష్టమని కేటీఆర్ తెలిపారు. ఈ రెండేళ్లు మనకు కష్టంగా ఉంటుందని కొత్తగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచ్‌లతో అన్నారు. రేవంత్ సర్కార్ అన్ని వర్గాలను మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. షాపుల యూరియా ఇవ్వనోడు.. యాప్‌ల యూరియా ఇస్తాడంట అని ఎద్దేవా చేశారు. 2014 నాటికి తెలంగాణ అప్పు రూ.72 వేల కోట్లుగా ఉందని తెలిపారు. 2023 నాటికి తెలంగాణ అప్పు రూ.మూడున్నర లక్షల కోట్లు అయ్యిందని అన్నారు. అంటే.. బీఆర్ఎస్ హయాంలో రూ.2.80 లక్షల కోట్ల అప్పు చేశారని వివరించారు. అంటే కేసీఆర్ చేసిన మొత్తం అప్పు రూ.2.80 లక్షల కోట్లే అని తెలిపారు. అదే రేవంత్ రెడ్డి అప్పు తెచ్చి ఏంచేసిండో చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలోనే మున్సిపల్ ఎన్నికలు రాబోతున్నాయని కేటీఆర్ తెలిపారు. తాండూరులో ఉండే 36 వార్డుల్లో ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు కోసం ఇప్పటి నుంచే కార్యాచరణ చేపట్టాలని అన్నారు.తాండూరు నియోజకవర్గం నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ వారిని సన్మానించారు. కాంగ్రెస్ ఎక్కడ ఉంటే అక్కడ ప్రోగ్రెస్ ఉండదు.. రెండేళ్లు మనకు కష్టాలు తప్పవు అని సెటైర్లు వేశారు. అయితే, కారు గుర్తు ఉండి, కేసీఆర్ గుర్తుకు వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోండి అని కేటీఆర్ తెలిపారు. రెండేళ్లు బీఆర్ఎస్ కు పరీక్ష కాలం.. కాంగ్రెస్ వాళ్లు ఏమైనా అంటే తలదించుకుని వెళ్లండి, రెండు అడుగులు వెనక్కు వెళ్లండి అని సూచించారు. పంచాయతీలకు డబ్బులు కేంద్ర ప్రభుత్వం నుంచి నేరుగా వస్తాయి, ఎవరి ప్రమేయం ఉండదన్నారు. బీఆర్ఎస్ సర్పంచులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వమని ఓ కాంగ్రెస్ ఎమ్మెల్యే అంటున్నారు.. ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు ఇలా అన్నింటి జాబితా పంచాయతీల్లో పెట్టాల్సిందే.. సర్పంచులు, పంచాయతీల చేతిలోనే ఉంటుంది.. నిధులు రావడం లేదని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెప్తున్నారు.. కాంగ్రెస్ చేతిలో మోసపోని వారంటూ ఎవరూ లేరు, అందరూ బాధపడుతున్నారు.. జనవరి, ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు వస్తాయని అంటున్నారు.. ఇప్పటి నుంచే సిద్ధం కావాలి.. గ్రామీణ ప్రాంతాల వారికి మున్సిపల్ ఎన్నికల బాధ్యతలు అప్పగించండి అని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.

# 2029 నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఎపి









**ప్రతీ ఇంటి నుంచి చెత్త కలెక్ట్ చేసే పక్రియ**

**ప్రజల భాగస్వామ్యంతోనే ఇది సాధ్యం**

**స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు**

**అనకాపల్లి,డిసెంబర్20(జై భీమ్ న్యూస్):**

2029 నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా పనిచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 86 మెట్రిక్ టన్నుల చెత్త ఉంచి పోయిందని.. అక్టోబర్ 2 నాటికి ఆ చెత్త తొలగించామని తెలిపారు. ఫిబ్రవరి 15 నాటికి ప్రతీ ఇంటి నుంచి చెత్త కలెక్ట్ చేసే పక్రియ 100 శాతం పూర్తి చేస్తామని చెప్పారు. అనకాపల్లి జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించారు. ఇందులో భాగంగా తాళ్ళపాలెంలో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం పాల్గొని మాట్లాడారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమం సమయంలో ప్రధాని తనకో బాధ్యతను అప్పగించినట్లు చెప్పారు. అన్ని రాష్ట్రాల సీఎంలతో సమగ్ర చర్చ జరిపి నిర్వహణ అప్పగించారన్నారు. ఏ కార్యక్రమం అయినా ప్రజల భాగస్వామ్యంతోనే విజయాలు సాధించగలమని చెప్పుకొచ్చారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ముందుండి నడిపించేది గ్రీన్ సోల్జర్లని.. వారికి అభివాదాలు తెలియజేశారు. రీసైకిల్ ఏకానమి సృష్టించామని.. అందరి ఆరోగ్యం కోసం ఈ పని చేస్తున్నట్లు తెలిపారు. సాలిడ్ వేస్ట్ ను కంపోస్ట్ యూరియాగా మారుస్తున్నారని దీని వల్ల రైతులకు దిగుబడి పెరుగుతోందన్నారు. పారిశుద్ధ్య కార్మికులే నిజమైన సైనికులని చెప్పుకొచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో కిచెన్ గా÷-డ్గ÷న్స్‌కు రూ.5లక్షలు సాయం అందిస్తామన్నారు చంద్రబాబు. వేస్ట్ ఎనర్జీ ఎ÷-లాంట్‌తో రోజు వెయ్యి టన్నుల చెత్త సేకరించి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారని చెప్పారు. అక్టోబర్ 2 తర్వాత రాష్ట్రంలో సింగల్ యూస్ ఎ÷-లాస్టిక్ ఉండకూడదన్నారు. ఏ ఆఫీస్‌కు వెళ్లకుండా మొబైల్ ద్వారానే సేవలు పొందే అవకాశం తెస్తున్నామని చెప్పారు. 'నాది ఉడుంపట్టు.. వదిలి పెట్టేది లేదు' అని తేల్చి చెప్పారు. స్వచ్ఛాంధ్రలో అనకాపల్లి 13వ స్థానంలో ఉందన్న సీఎం.. ఇంకా మెరుగుపడాలని సూచించారు. అనకాపల్లి పరిశ్రమల హబ్‌గా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. జిల్లాలో మొదటి ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ ను 90 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అరకు కాఫీ కోసం ఆనంద్ మహేంద్ర ట్వీట్ చేశారని పేర్కొన్నారు. అనకాపల్లిలో ఆర్గానిక్ బెల్లం చేసి ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసేలా ముందుకెళ్లాలని సూచించారు. రెండు నెలల్లో పోలవరం నీళ్లు అనకాపల్లికి వస్తాయన్నారు. గోదావరి నీళ్లు వంశధారకు అనుసంధానం చేస్తామని తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి పూర్వోదయ కింద కేంద్రాన్ని సహాయం కోరినట్లు చెప్పారు. ప్రపంచం మొత్తం విశాఖ వైపు చూస్తోందన్నారు సీఎం. త్వరలో అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ మిట్టల్‌తో స్టీల్ సిటీ ఏర్పడుతుందని వెల్లడించారు. అల్యూమినియం సిటీ కూడా సిద్ధం చేస్తున్నామన్నారు. మెడికల్ కాలేజ్‌లకు పీపీపీ కింద ఇచ్చామన్న సీఎం.. గతంలోనూ 104, 108లు ప్రైవేట్‌కే ఇచ్చారు కదా? ప్రశ్నించారు. రుషికొండను గుండు కొట్టారని విమర్శించారు. రుషికొండకు రూ.500 కోట్లు ఖర్చు చేశారని.. ఆ సొమ్ములతో మెడికల్ కాలేజ్ కట్టొచ్చన్నారు. వైసీపీ హయాంలో ఏజెన్సీని గంజాయి వనంగా మారిస్తే.. కూటమి ప్రభుత్వం వచ్చి కాఫీవనంగా మార్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE



# వాళ్ల పేర్లు చెబితే షాకవుతారు

## ఇండస్ట్రీపై రాధికా ఆప్టే వ్యాఖ్యలు

ఎటువంటి అంశంపైనైనా ముక్కుసూటిగా మాట్లాడే నటి రాధికా ఆప్టే, సినీ పరిశ్రమలో తన 20 ఏళ్ల ప్రయాణంపై మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా దక్షిణాది చిత్రాల్లో కేవలం డబ్బు కోసమే నటించాల్సి వచ్చిందని, ఆ సమయంలో కొన్ని భయంకరమైన అనుభవాలను ఎదుర్కొన్నానని ఆమె వెల్లడించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో రాధికా ఆప్టే మాట్లాడుతూ.. "ఒకప్పుడు ఆర్థిక పరిస్థితుల వల్ల సౌత్ సినిమాలు చేయాల్సి వచ్చింది. ఆ సెట్స్‌లో కొన్నిసార్లు భయంకరమైన అనుభవాలు ఎదురయ్యాయి. మొత్తం సెట్‌లో నేనొక్కదాన్నే మహిళను ఉండేదాన్ని. మారుమూల ప్రాంతాల్లో షూటింగ్ జరిగేది. నా సిబ్బందిని కూడా అనుమతించేవారు కాదు. మహిళల గురించి అసభ్యకరమైన జోకులు వేస్తూ నన్ను చాలా అసౌకర్యానికి గురిచేశారు" అని తెలిపారు. "సాధారణంగా నేను ధైర్యంగా ఉంటాను. కానీ ఆ రోజుల గురించి ఆలోచిస్తే ఇప్పటికీ నా గుండె భయంతో వేగంగా కొట్టుకుంటుంది. ఏ నటికీ అలాంటి పరిస్థితి రాకూడదు" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బాలీవుడ్‌లోనూ తనకు కొన్ని చేదు అనుభవాలు ఎదురైనట్లు ఆమె చెప్పారు. "కొన్ని ఆఫర్ల కోసం కొందరిని కలిశాను. వాళ్లతో మాట్లాడాక మళ్లీ జీవితంలో కలవకూడదని నిర్ణయించుకున్నాను. వాళ్లు ఇండస్ట్రీలో చాలా పేరున్న వ్యక్తులు. వాళ్ల పేర్లు చెబితే అందరూ ఆశ్చర్యపోతారు" అని రాధిక పేర్కొన్నారు. 2005లో హిందీ సినిమాతో నటిగా అరంగేట్రం చేసిన రాధికా ఆప్టే.. ఆ తర్వాత తమిళం, మరాఠీ, మలయాళ చిత్రాల్లోనూ నటించారు. 2010లో 'రక్త చరిత్ర' సినిమాతో ఆమె టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయమయ్యారు.

# కుల వ్యవస్థపై 'దండోరా'.. ఆలోచింపజేస్తున్న ట్రైలర్

తెలంగాణ గ్రామీణ నేపథ్యంలోని సామాజిక అంశాలను స్ప ృశిస్తూ తెరకెక్కిన చిత్రం 'దండోరా'. ఈ నెల 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ సినిమాకు సంబంధించి చిత్రం యూనిట్ తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది. ప్రస్తుతం ఈ ట్రైలర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటూ సినిమాపై అంచనాలను పెంచుతోంది. "మన చావు పుట్టుకలన్నీ ఈ ఊరి బయట రాసిండ్రా ఆ దేవుడు.." అనే డైలాగ్‌తో ప్రారంభమయ్యే ఈ ట్రైలర్, గ్రామాల్లో ఇంకా కొనసాగుతున్న కుల వివక్షను కళ్లకు కట్టినట్లు చూపిస్తోంది. ఊరి బయట శవాన్ని మోసుకెళ్తున్న ద ృశ్యాలు కథలోని తీవ్రతను, సామాజిక కోణాన్ని తెలియజేస్తున్నాయి. మురళీకాంత్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మించారు. శివాజీ, నవదీప్, నందు, రవిక ృష?, బిందుమాధవి, మౌనికా రెడ్డి వంటి భారీ తారాగణం ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషించారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నైజాం ఏరియాలో ఈ చిత్రాన్ని విడుదల చేస్తుండటం విశేషం. విదేశాల్లో కూడా సుమారు 200కు పైగా థియేటర్లలో ఈ సినిమాను ప్రదర్శించనుండగా, ఈ నెల 23నే అక్కడ ప్రీమియర్ షోలు వేయనున్నారు. మార్క్ కె. రాబిన్ అందించిన సంగీతం సినిమాకు అదనపు ఆకర్షణగా నిలుస్తుందని, తెలంగాణ మట్టి కథలను ఇష్టపడే ప్రేక్షకులను ఈ సినిమా తప్పకుండా ఆకట్టుకుంటుందని చిత్ర బ ృందం ధీమా వ్యక్తం చేస్తోంది.






# ఉస్తాద్ భగత్ సింగ్' సెట్స్ నుంచి బీటీఎస్ వీడియోలు పంచుకున్న రాశీ ఖన్నా

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా, దర్శకుడు హరీశ్ శంకర్ తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్'. ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్న నటి రాశీ ఖన్నా, తాజాగా షూటింగ్ సెట్స్ నుంచి కొన్ని ఆసక్తికరమైన బీటీఎస్ (బిహైండ్ ది సీన్స్) వీడియోలను అభిమానులతో పంచుకున్నారు. తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఈ వీడియోలను షేర్ చేసిన రాశీ ఖన్నా, "యాక్షన్ మరియు కట్ మధ్య నిశ్శబ్దం ఉంటుంది. కొన్నిసార్లు నవ్వులు కూడా ఉంటాయి" అంటూ దర్శకుడు హరీశ్ శంకర్‌ను ట్యాగ్ చేశారు. ఈ వీడియోలను చూస్తే, ఆమె షూటింగ్‌ను ఎంతో ఆస్వాదిస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. గతంలో కూడా పవన్ కల్యాణ్‌తో కలిసి పనిచేయడం ఒక గౌరవంగా భావిస్తున్నానని రాశీ పేర్కొన్న విషయం తెలిసిందే. ఆయనతో దిగిన ఒక సెల్ఫీని పంచుకుంటూ, ఈ సినిమా తనకు ఎప్పటికీ గుర్తుండిపోయే మధుర జ్ఞాపకం అని ఆమె తెలిపారు. 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంలో రాశీ 'శ్లోక' అనే ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నట్లు చిత్రబృందం గతంలో ప్రకటించింది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల మరో కథానాయికగా నటిస్తోంది. వీరితో పాటు పార్తిబన్, కేఎస్ రవికుమార్, రాంకీ, నవాబ్ షా, గౌతమి వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. గతంలో హరీశ్ శంకర్‌తో 'హైపర్', 'బెంగాల్ టైగర్' వంటి చిత్రాల్లో పనిచేసిన రాశీకి, పవన్ కల్యాణ్‌తో ఇది మొదటి సినిమా కావడంతో ప్రాజెక్ట్‌పై అంచనాలు నెలకొన్నాయి.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM